
IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
http://www.suryavastavam.in

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

సోమవారం | 01 జూలై 2024 | తిరుపతి
సంపుటి 1 | సంచిక 27
పేజీలు 8+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు హృదయంలో ఉంటుంది
-మహాత్మా గాంధీ



## పెంచిన మొత్తంతో పెన్షన్ పండుగ

### -దేశ చరిత్రలో సంచలనం



అమరావతి , సూర్యా వాస్తవం: దేశ చరిత్రలో ఎన్నడూలేని విధంగా లబ్ధి దారుల ఇళ్ళకు వెళ్ళి స్వయంగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి సామాజిక పెన్షన్లు అందించడం ఇదే మొదటి సారి కానుంది. జూలై 1న సామాజిక పెన్షన్ లబ్ది దారుల ఇళ్ళవద్దే రూ.7000 పెన్షన్ (నెలవారీ పెన్షన్ రు.4000 కలిపి ఏప్రిల్, మే,జూన్ నెలల బకాయి రూ.3000) అందిస్తామనే ఎన్నికల హామీ మేరకు...తాడేపల్లి మండలం పెనుమాక లో పెన్షన్ లబ్ధి దారుల ఇంటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయనున్నారు.

## చంద్రబాబుతో...... మోడీ మనసులో మాట

### 111వ మన్ కి బాత్ కార్యక్రమంలో మోడీ



అమరావతీ, సూర్యా వాస్తవం: దేశంలో కొత్తకొత్త విషయాల గురించి మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తారు ప్రధాని నరేంద్రమోదీ.సీఎం చంద్రబాబుతో కలిసి అరకు కాఫీ తాగుతూ అక్కడి విశేషాల గురించి ప్రధానంగా ప్రస్తావించారాయన. దేశానికి చెందిన అనేక ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా చాలా డిమాండ్ ఉందని గుర్తుచేశారు. అటువంటి వాటిలో అరకు కాఫీ ఒకటని గుర్తు చేశారాయన. ప్రతీనెల మన్ కీ బాత్ ద్వారా కొత్త విషయాలు బయటపెడతారు ప్రధాని నరేంద్రమోదీ. ఈసారి ఏపీలో అరకు కాఫీ గురించి కొన్ని విషయాలను ప్రధానంగా ప్రస్తావించారు. దేశానికి చెందిన చాలా ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా మాంచి డిమాండ్ ఉందని గుర్తు చేశారు. అందులో అరకు కాఫీ ఉత్పత్తి ఒకటని గుర్తు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడుతో ఒకసారి విశాఖలో .ఈసారి ఏపీలో అరకు కాఫీ గురించి కొన్ని విషయాలను ప్రధానంగా ప్రస్తావించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో ఒకసారి విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో అరకు కాఫీ రుచి చూసే అవకాశం తనకు లభించిందన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా చాలా అవార్డులు వచ్చాయన్నారు. ప్రధాని మోదీ. ఢిల్లీలో జరిగిన జీ 20 సమ్మిత్‌లో కూడా అరకు కాఫీ ప్రాచుర్యం పొందిందని గుర్తుచేశారు. ఉమ్మడి విశాఖ ఏజెన్సీలో దాదాపు లక్షన్నర ట్రైబల్ ఫ్యామిలీలు అరకు కాఫీ సాగుతో ముడిపడి ఉందని గుర్తుచేశారు. 2లో

## వెంకయ్యనాయుడి వాగ్ధాటి ముందు ఎవరూ నిలవలేరు : ప్రధాని మోదీ



హైదరాబాద్ జూన్ 30 (సూర్య వాస్తవం) : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గ్రామీణం ప్రాంతం నుంచి ఉన్నత స్థానానికి ఎదిగారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. వెంకయ్యనాయుడి పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవిత ప్రస్థానంపై రూపొందించిన మూడు పుస్తకాలను వర్చువల్‌గా ప్రధాని విడుదల చేశారు. దీనికి సంబంధించి హైదరాబాద్ గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. 'సేవలో వెంకయ్యనాయుడు జీవితం', '13వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు లక్ష్యం, సందేశం', 'మహానేత వెంకయ్యనాయుడు జీవితం, ప్రయాణం' అనే పుస్తకాలను మోదీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. వెంకయ్య జీవితంపై పుస్తకాలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఇవి దేశ ప్రజలకు మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు. "వెంకయ్యనాయుడితో సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం నాకు దక్కింది. వేలాది కార్యకర్తలు ఆయన నుంచి ఎంతో నేర్చుకున్నారు. అత్యయిక పరిస్థితి వేళ ఆయన పోరాడారు. 17 నెలల జైలు జీవితం గడిపారు. గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖలో వెంకయ్యనాయుడు తనదైన ముద్ర వేశారు. స్వచ్ఛభారత్, అమృత్ యోజన వంటి ఎన్నో పథకాలు సమర్థంగా అమలు చేశారు. ఆయన వాగ్ధాటి ముందు ఎవరూ నిలవలేరు. రాజ్యసభ ఛైర్మన్‌గా సభను సజావుగా నడిపారు. ఆయన సేవలను దేశం మరవదు. ఆర్టికల్ 370 రద్దు బిల్లు తొలుత రాజ్యసభ ముందుకు వచ్చింది. బిల్లు ఆమోదంలో వెంకయ్య పాత్ర కీలకం. రాజ్యసభ నిర్వహణలో ఆయన అనుభవం ఉపయోగపడింది. దీర్ఘకాలం ఆయన ఆరోగ్యంగా ఉండి మార్గనిర్దేశం చేయాలి" అని ప్రధాని మోదీ అన్నారు. 2లో

## 16ఏళ్లు ఎదురు చూశాం.. ప్రాణాల కోసం నిమిషాలు ఓపిక పట్టలేమా..



న్యూఢిల్లీ జూన్ 30 (సూర్య వాస్తవం) : 16 ఏళ్ల నిరీక్షణ అనంతరం భారత జట్టు టీ20 ప్రపంచ కప్పును చేజిక్కించుకుంది. శనివారం రాత్రి దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో విజయం సాధించింది. దీంతో దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. రోహిత్ సేన పోరాటాన్ని కొనియాడుతున్నారు. వివిధ రాష్ట్రాల పోలీసులు ఈ విజయాన్ని ప్రజావగాహనకు వాడుకొంటున్నారు. క్రికెట్ అభిమానుల మనసు గెలుచుకునేలా, సామాన్యులకు అర్థమయ్యేలా ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పిస్తూ దిల్లీ ట్రాఫిక్ పోలీసులు చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. "భారత్ మరో టీ20 వరల్డ్‌కప్‌ను గెలవడానికి 16 సంవత్సరాల 9 నెలల 5 రోజులు (52,70,40,000 సెకన్లు) మనమందరం వేచి ఉన్నాము. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కూడా కొంచెం ఓపికగా ఉందాం. మంచి క్షణాల కోసం వేచి ఉండాల్సిన అవసరం ఉంది. ఇంకా ఏమి చెప్పగలం? టీం ఇండియాకు హృదయపూర్వక అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు. "బ్రేకింగ్ న్యూస్: దక్షిణాఫ్రికా అభిమానుల హృదయాలను బద్దలు కొట్టినందుకు భారత బౌలర్లను దోషులుగా పరిగణిస్తున్నాము. వారికి విధించే శిక్ష మిలియన్ల మంది అభిమానుల నుంచి జీవితకాలం ప్రేమను పొందడమే" అని పోస్ట్ చేస్తూ యూపీ పోలీసులు తమదైన శైలిలో నెటిజన్లను ఆకర్షించారు.

## పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు



న్యూఢిల్లీ జూన్ 30 (సూర్య వాస్తవం) : పూరీ జగన్నాథుడి విశ్వప్రసిద్ధ రథయాత్ర మహోత్సవాలు జులై 6 నుంచి జులై 19 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 315 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, డిప్యూటీ సీఎంలు కనకవర్ధన్ సింగ్ దేవ్, ప్రభాతి పరిడలకు 2లో

## వైకాపా ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల డీఎస్సీ ప్రకటన రద్దు

అమరావతి జూన్ 30 (సూర్య వాస్తవం) : మెగా డీఎస్సీతోపాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించేందుకు కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జులై 1న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో.. గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల డీఎస్సీ ప్రకటనను రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో 6,100 టీచర్ పోస్టులు మాత్రమే ఉన్నాయి. తాజాగా కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారు, ఈ టెట్ ప్రకటన తర్వాత బీఈడీ, డీఈడీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డీఎస్సీతోపాటు టెట్ కూడా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. టెట్, మెగా డీఎస్సీకి ఒకేసారి కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మొదట టెట్ నిర్వహిస్తారు. ఆ తర్వాత డీఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం డీఎస్సీ పరీక్ష ఉంటుంది. జులై 1న మెగా డీఎస్సీ, టెట్‌కు ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు రుసుములు చెల్లించాల్సిన అవసరం ఉండదు. కానీ, కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అంతర్జాతీయ నిపుణులు



అమరావతి జూన్ 30 (సూర్య వాస్తవం) :వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టుకు జరిగిన నష్టంపై చంద్రబాబు సర్కారు అంతర్జాతీయ నిపుణులతో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా అమెరికా, కెనడాల నుంచి వచ్చిన జలవనరుల నిపుణులు నలుగురు ఆదివారం ఉదయం ప్రాజెక్టు వద్దకు చేరుకుని, పరిసరాలను పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో అమెరికాకు చెందిన డేవిడ్ పి పాల్, గెయిన్ ఫ్రాంకో డి సిక్కో, కెనడాకు చెందిన రిచర్డ్ డానెల్లీ, సీన్ హించ్ బెర్గర్ ఉన్నారు. జులై 3 వరకు జరగనున్న ఈ టూర్ లో భాగంగా డయాఫ్రం వాల్, రెండు కాఫర్ డ్యాంలు, గైడ్ బండ్‌లను పరిశీలించి, ప్రాజెక్టు డిజైన్ నుంచి ఇప్పటి వరకు జరిగిన నిర్మాణంపై సమగ్ర అధ్యయనం చేయనున్నారు. తర్వాత పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థలతో కలిసి సమీక్ష జరుపుతారు.

## సీఎం చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా



అమరావతి జూన్ 30 (సూర్య వాస్తవం) : ముఖ్యమంత్రి చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాను నియమిస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కార్తికేయ మిశ్రా కేంద్ర ఆర్థికశాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు. దీంతో ఆయన్ను ఏపీ సర్వీసుకు పంపాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. ముఖ్యమంత్రి రాసిన లేఖపై స్పందించిన డీవోపీటీ .. కార్తికేయ మిశ్రాను ఏపీ క్యాడర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకుంది.

# ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందేందుకు మరో అవకాశం.!

## 2వ దశ దరఖాస్తు సమర్పణ ప్రారంభమైంది



ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందేందుకు మరో అవకాశం.! 2వ దశ దరఖాస్తు సమర్పణ ప్రారంభమైంది. ఈ పథకం సదుపాయం చిన్న గ్రామాల్లో కూడా అందుబాటులో ఉండాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతి నెల గ్యాస్ సిలిండర్ పొందేందుకు సబ్సిడీ ఇవ్వబడుతుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అతి తక్కువ ధరకు వంటగ్యాస్ సరఫరా చేయడం ఈ పథకం లక్ష్యం. మే 1, 2016న ఈ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం ఇప్పుడు ఉజ్వల యోజన 2.0గా పేరు మార్చబడింది. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు ఈ పథకంలోని సౌకర్యాలు చిన్నచిన్న గ్రామాలకు కూడా అందాలనేది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతినెలా గ్యాస్ సిలిండర్ పొందేందుకు సబ్సిడీని కూడా అందజేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో నివసించే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుంది. తద్వారా గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వంట చేసుకోవచ్చు. ఈ పథకం 2016లో అమలు చేయబడింది మరియు ఇప్పటికే 1 కోటి మందికి పైగా లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ కనెక్షన్‌ను పొందారు. ఇప్పుడు ఉజ్వల యోజన 2వ దశ ప్రక్రియ ప్రారంభమైంది మరియు ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ పొందాలనుకునే వారందరూ ప్రభుత్వం నుండి అధికారిక సమాచారం పొందిన వెంటనే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

### ఉజ్వల పథకం పథకం యొక్క అర్హత

– ప్రధానమంత్రి ఉజ్వల యోజన 2వ దశకు దరఖాస్తు చేసుకోవడానికి మహిళలు మాత్రమే అర్హులు, – మహిళా దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయుడై ఉండాలి మరియు 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసి ఉండాలి. –గ్రామం నుండి దరఖాస్తుదారుడి వార్షిక ఆదాయం రూ.లక్ష లోపు ఉండాలి. నగరం నుండి దరఖాస్తుదారుడి ఆదాయం 1 లక్ష రూపాయల లోపు ఉండాలి. – దరఖాస్తుదారుని కుటుంబంలోని ఇతర సభ్యులు ఈ పథకం సదుపాయాన్ని పొంది ఉండకూడదు. ఈ పథకం కోసం అవసరమైన పత్రలు – ఆధార్ కార్డు –చిరునామా ప్రూఫ్ రేషన్ కార్డు – బ్యాంక్ పాస్ బుక్ –ఫోను నంబరు –పాస్‌పోర్ట్ సైజు ఫోటో దరఖాస్తు ప్రక్రియ అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించండి. హోమ్‌పేజీలో ఉజ్వల పథకం యోజన 2.0 కోసం దరఖాస్తు ఎంపికను ఎంచుకోండి. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి మొత్తం సమాచారం వస్తుంది. పేజీ దిగువన ఆన్‌లైన్ పోర్టల్ అనే ఆప్షన్ ఉంటుంది. దాన్ని ఎంచుకోండి. అక్కడ కనిపించే జాబితా నుండి గ్యాస్ కంపెనీని ఎంచుకోండి. ఆపై మీ ఫోన్ నంబర్ , లాగిన్ చేయండి. అప్పుడు దరఖాస్తు ఫారమ్ వస్తుంది. అక్కడ అడిగిన మొత్తం సమాచారాన్ని సరిగ్గా పూరించండి. మొత్తం సమాచారం సరైనదేనని ధృవీకరించిన తర్వాత, దరఖాస్తు ఫారమ్ యొక్క ప్రింటవుట్ తీసుకోండి.

# ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం

అమరావతీ, సూర్య వాస్తవం: కొత్త ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో అన్ని శాఖలలోనూ లోటుపాట్లను, అవకతవకలపై అధికారులు, నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టీ తప్పులను సరిదిద్దుతున్నారు. ఈ ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వ కార్లపై చట్ట పరమైన చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రతి వాహనాలపై ప్రభుత్వ వాహనం, పోలీస్ అంటూ రాస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ వాహనం స్టిక్కర్ తొలగించేందుకు అధికారులకు సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏ పి 18 పోలీస్ వాహనాల మినహా, పోలీస్ అని రాస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.జూలై 5వ తేదీ లోపు ప్రభుత్వ వాహనం, పోలీసులు, స్టిక్కర్స్ తొలగింపును సూచించారు.

# నగరాన్ని స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలి

మచిలీపట్నం, సూర్య వాస్తవం: మచిలీపట్నం నగరాన్ని స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి నగరంలో శానిటేషన్, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, నగర పాలక సంస్థ ఆదాయ వ్యయాలపై సమీక్షించారు. నగరంలోఇంటింటి చెత్త సేకరణ గురించి కలెక్టర్ ఆరా తీశారు. వాహనాల ద్వారా చెత్త సేకరణ రెగ్యులర్గా జరగాలన్నారు. శానిటేషన్ సిబ్బంది డివిజన్ల వారీగా ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను వసూళ్లు సంబంధించి పెద్ద మొత్తంలో బకాయిలు పడిన వారి నుండి వసూళ్లకు ప్రాధాన్యత నివ్వాలని అధికారుల ఆదేశించారు. అనంతరం కలెక్టర్ స్థానిక కోనేరు సెంటర్ సందర్శించి డస్ట్ బిన్ వద్ద పరిస్థితి పరిశీలించారు., పండ్ల వర్తక వ్యాపారులతో మాట్లాడి, నగర పౌరులను కలిసి శానిటేషన్ చెత్త సేకరణ గురించి ఆరా తీశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్తకులు షాపులు మూసే సమయంలో వారి నుండి చెత్త సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. పగలు, రాత్రుళ్ళు నగరంలో రోడ్లపై పశువుల సంచారం ఎక్కువగా ఉంటున్నదని కొంతమంది పౌరులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోనేరు సెంటర్లో మైక్ లో మాట్లాడుతూ స్వచ్ఛ సుందర నగరంగా మచిలీపట్నం నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వాహనాల ద్వారా ఇంటింటి చేత్త సేకరణ సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తామన్నారు. తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత తో పాటు నగరం పరిశుభ్రంగా ఉండేలా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పౌరులు సహకరించాలని సూచించారు. నగరంలో శానిటేషన్ పరిస్థితి మెరుగుపరిచేందుకు డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ దఫాలుగా చేపడతామన్నారు.

# రాజకీయ నేతల గుప్పెట్లో బందీలయిన క్రీడా సంఘాలు

## –ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి విన్నవిస్తున్న క్రీడాకారులు


అమరావతి జూన్ 30 (సూర్య వాస్తవం) : గత వై. ఎస్. ఆర్. సి. పి. ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని రంగాలూ అధోగతి పాలయ్యాయి. క్రీడారంగం సైతం అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్రంలో దారి తప్పిన వ్యవస్థలను దారిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధృడ సంకల్పంతో వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అమితంగా ఇష్టపడే మేధావులు, ప్రముఖులు, వాణిజ్యవేత్తలు, క్రీడాకారులు పవన్ కళ్యాణ్‌ని కలుస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, ఢిల్లీకి చెందిన క్రీడాకారులు ఈ మధ్య కాలంలో కలిసిన వారిలో ఉన్నారు. ఇలా కలసినవారిలో ప్రముఖ క్రికెటర్ శ్రీ హనుమ విహారి కూడా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ లో క్రీడారంగం అభివృద్ధికి దోహదపడే అనేక విషయాలను వారు ప్రస్తావించారు. క్రీడా సంఘాలు బాగుపడితేనే అత్యుత్తమ క్రీడాకారులు రూపొందుతారని దానికి సరైన మార్గదర్శనం చేసేవారు అవసరమని వారు పవన్ కళ్యాణ్‌కి విన్నవించారు. క్రీడలతో సంబంధంలేని వారి చేతికి క్రీడా సంఘాలను అప్పగించవద్దని వారు ఆవేదనతో విన్నవించారు. క్రికెట్ లో అనుభవం ఉన్న వారికే క్రికెట్ సంఘం భాద్యతలు అప్పగించాలని, అలాగే కబడ్డీ ఆటపై పట్టు ఉన్నవారికే కబడ్డీ సంఘాన్ని అప్పగించాలని, ఇదే పద్ధతి అన్ని సంఘాలలో అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని సూచించారు. డా సంఘాలలో జరుగుతున్న కొన్ని విషయాలను క్రీడాకారులు వివరించినప్పుడు పవన్ కళ్యాణ్ ఆవేదన చెందారు. కొన్ని క్రీడా సంఘాలు రాజకీయ ఉపాధి ఆవాస కేంద్రాలుగా మారిపోవడం వల్ల క్రీడాకారులకు ఇచ్చే సర్టిఫికేట్లు అంగడి సరుకుగా మారిపోయాయని తెలిపారు. దానివల్ల ఎటువంటి క్రీడానుభవం లేనివారు క్రీడాకారుల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో సీట్లు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడా సంఘాలలో తిష్టవేసిన రాజకీయ నాయకులు క్రీడాకారుల ఎంపికలో తమ బంధువులు, సన్నిహితుల పిల్లలను వారి అధికార దర్పంతో ఎంపిక చేయిస్తున్నారనీ ఫలితంగా పోటీలలో వారు నిలబడలేకపోతున్నారని తమ బాధను వెలిబుచ్చారు. క్రీడా సంఘాల నిధులు యధేచ్ఛగా దోపిడీకి గురవుతున్నాయనీ, క్రీడా సంఘాలలో క్రీడానుభవం లేని రాజకీయనాయకులకు ప్రవేశం లేకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి, ముఖ్యంగా క్రికెట్ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని వారు ముందుకు వచ్చారు. క్రీడాకారుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు విన్న పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చిస్తానని వారికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్. డి. ఏ. ప్రభుత్వం క్రీడా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, క్రీడలకు వైభవాన్ని తప్పకుండా తీసుకు వస్తామని తనను కలిసిన క్రీడాకారులకు భరోసా ఇచ్చారు.

# నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా 'స్టాప్ డయేరియా' కార్యక్రమం

## * కేంద్రం ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ సర్వ సన్నద్ధం
## * ఐదేళ్ల లోపు చిన్నారుల్లో డయేరియా మరణాల్ని నిరోధించడమే లక్ష్యం

అమరావతి జూన్ 30 (సూర్య వాస్తవం) : జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 'స్టాప్ డయేరియా' అవగాహన ,ప్రచార, కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సర్వ సన్నద్ధమయ్యింది. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు దిశానిర్దేశం మేరకు అన్ని జిల్లా, సెకండరీ హెల్త్ ఆసుపత్రులు , వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ యస్. వెంకటేశ్వర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తోంది. ఐదేళ్ల లోపు చిన్నారుల్లో ప్రాణాంతకంగా మారుతున్న డయేరియా వ్యాధిని నిరోధించి మరణాల బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 'స్టాప్ డయేరియా' ప్రచార కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ మేరకు జూన్ 14 నుండి సన్నాహక చర్యల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా, జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లూ చేసింది. డయేరియా (నీళ్ళ విరోచనాల) కారణంగా సంభవిస్తున్న చిన్నారుల మరణాలను నిరోధించడమే లక్ష్యంగా దీన్ని రూపొందించారు. ఇప్పటికే అమలులో ఉన్న డయేరియా నివారణ కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు ఓఆర్ఎస్ ఇవ్వడంతో పాటు రెండు వారాల పాటు జింక్ ట్యాబ్లెట్లు ఇస్తున్నారు. దీన్ని మరింత విస్తరించి కొత్తగా రూపొందించిన స్టాప్ డయేరియా కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు 14 రోజులకు సరిపడా జింక్ ట్యాబ్లెట్లను కూడా అందజేస్తారు. అంతేకాకుండా డయేరియా వ్యాధి నిరోధానికి పూర్తి స్థాయిలో తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు గాను 2 నెలల పాటు సుదీర్ఘ ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం అమలులో వైద్య ఆరోగ్య శాఖతో పాటు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, పట్టణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమం , గిరిజన సంక్షేమం వంటి పలు ప్రభుత్వశాఖలు భాగస్వామ్యమయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఐదేళ్ల లోపు చిన్నారుల్లో నీళ్ల విరేచనాల నిరంతర సమస్యను పరిష్కరించడానికి, మరణాలను పూర్తి స్థాయిలో నిరోధించడానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ దీర్ఘకాల ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (ఐడిసిఎఫ్) కార్యక్రమాన్ని 'స్టాప్ డయేరియా ' పేరుతో కొత్తగా రూపొందించింది. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం, డయేరియా సమస్యను నిరోధించడం, దాని నుండి చిన్నారులను రక్షించడం, చికిత్స అందించడం వంటి చర్యలు తీసుకుంటోంది. తాజాగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)తో పాటు జింక్ ట్యాబ్లెట్ల వినియోగాన్ని పెంచడంపై దృష్టి సారించింది. కాగా కొత్తగా చేపట్టిన ఈ కార్యక్రమంలో డయేరియా , వ్యక్తి గత , పరిసరాల పారిశుధ్య నిర్వహణ, చేతులు శుభ్రంగా కడుక్కోవడం , టాయిలెట్ల నిర్వహణ , శుభ్రత , చిన్నారులకు ఓఆర్ఎస్ అందించడం వంటి అంశాలకు ప్రాధాన్య తనిస్తూ రెండు దశల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. మొదటి దశలో స్టాప్ డయేరియా సన్నాహక కార్యక్రమం జూన్ 14 నుండి 30 వరకు వరకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టగా , రెండో దశ కార్యక్రమాన్ని జూలై 1నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సమయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆశా వర్కర్లు , ఎఎన్ ఎం , సిహెచ్వో ల ద్వారా పంపిణీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. ఐదేళ్లలోపు పిల్లలున్న ఇళ్లకు వీరు వెళ్లి డయేరియా బారిన పడకుండా ఉండాలంటే ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, డయేరియా బారిన పడ్డాక ఏంచేయాలి అనే అంశాలపై అవగాహన కల్పిస్తారు. డయేరియా సోకిన వెంటనే ఓఆర్ ఎస్ ద్రావణాన్ని తయారు చేయడం , వాడడం వంటి విషయాల్ని వివరించడమే కాకుండా డయేరియా ఉన్నట్లు సమాచారమందిస్తే 14 రోజులకు సరిపడా జింక్ ట్యాబ్లెట్లను కూడా అందించేలా చర్యలు తీసుకుంటారు. దీంతో పాటు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, టాయిలెట్ల నిర్వహణ, సబ్బుతో చేతులు కడుక్కోవడం , సురక్షిత నీటి వాడకం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రచార సామగ్రిని ఆశా, ఎఎన్ ఎం , సిహెచ్వో ల బృందాలకు అందజేసింది. స్టాప్ డయేరియా సన్నాహక కార్యక్రమాన్ని జూన్ 24న కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖామంత్రి శ్రీ జె.పి.నడ్డా న్యూఢిల్లీలో ప్రారంభించిన విషయం తెలిసిందే. స్టాప్ డయేరియా ప్రచారంలో ప్రధానాంశాలు ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య వసతుల్లో సరైన నిర్వహణ, అవసరమైన వైద్య సామాగ్రి (ఓఆర్ఎస్, జింక్) లభ్యతను నిర్ధారించడం. స్వచ్ఛమైన నీటిని అందుబాటులోకి తేవడం, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం. సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడానికి పటిష్టమైన నాణ్యతా నియంత్రణ చర్యలు, స్థిరమైన పద్ధతుల్ని అమలు చేయడం, పోషకాహార కార్యక్రమాల్ని మెరుగుపరచడం, మెరుగైన పోషకాహార కార్యక్రమాల ద్వారా అతిసార వ్యాధులకు ప్రధాన కారణమైన పోషకాహార లోపాన్ని పరిష్కరించడం, పరిశుభ్రతకు సంబంధించి అవగాహన కార్యక్రమాల్ని ప్రోత్సహించడం, సమగ్ర పరిశుభ్రత విద్యా కార్యక్రమాల ద్వారా పిల్లల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలల్ని సన్నద్ధం చేయడం, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం వంటి కార్యక్రమాల్ని చేపట్టేలా స్టాప్ డయేరియాను రూపొందించారు.

# దేశ అత్యున్నత అధికారులుగా.. చిన్ననాటి స్నేహితులు



న్యూఢిల్లీ జూన్ 30 (సూర్య వాస్తవం) : బాల్య స్నేహితులిద్దరు దేశ రక్షణదళాల అత్యున్నత కమాండర్లుగా మారారు. వీరు మరెవరో కాదు దేశంలోని ఆర్మీ, నేవీ అధిపతులు. అడ్మిరల్ దినేష్ త్రిపాఠి భారత నౌకాదళ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దినేష్ త్రిపాఠి, ఉపేంద్ర ద్వివేది 1970లో మధ్యప్రదేశ్ రేవాలోని సైనిక్ స్కూల్‌లో కలిసి చదువుకున్నారు. నాటి నుంచే వారిద్దరి మధ్య బలమైన స్నేహబంధం ఉంది. ప్రస్తుతం వారు వేర్వేరు దళాలకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ పరస్పరం సలహా సంప్రదింపులు జరుపుతుంటారు. రక్షణ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి భరత్ భూషణ్ బాబు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని పోస్ట్ చేస్తూ.. "ఇద్దరు అద్భుతమైన విద్యార్థులను మిలటరీలో అత్యున్నత సేవలు అందించగలిగే అధికారులుగా తీర్చిదిద్దిన అరుదైన గౌరవం రేవాలోని సైనిక్ స్కూల్‌కు దక్కుతుంది" అని అభినందించారు. 1964 జులై 1న జన్మించిన లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబర్ 15న సైన్యంలో చేరారు. అనంతరం వివిధ కీలక పోస్టుల్లో పనిచేశారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘ కాలం సేవలు అందించారు.

# చంద్రబాబుతో...... మోడీ మనసులో మాట

మొదటి పేజీ తరువాయి

అరకు కాఫీ రుచికి ప్రధాన కారణం అక్కడి వాతావరణమే కారణమని యూనివర్సిటీ ప్రొఫెసర్లు పలు సందర్భాల్లో పేర్కొన్నారు. సముద్ర మట్టానికి 3600 అడుగుల ఎత్తులో ఉమ్మడి విశాఖ ఏజెన్సీలో కాఫీ తోటల సాగుకు అనువైన ప్రదేశం కూడా. కాఫీ చెట్ల మధ్య పొడవైన సిల్వర్ ఓక్ చెట్ల మధ్య సాగవుతాయి.అరకు కాఫీ రుచికి ప్రధాన కారణం అక్కడి వాతావరణమే కారణమని యూనివర్సిటీ ప్రొఫెసర్లు పలు సందర్భాల్లో పేర్కొన్నారు.

# వెంకయ్యనాయుడి వాగ్ధాటి ముందు ఎవరూ నిలవలేరు: ప్రధాని మోదీ

దేశ ప్రజలకు ప్రధాని అందిస్తున్న సేవలు కొనసాగించాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ నినాదంతో ఆయన ముందుకెళ్తున్నారని చెప్పారు. అవసరం ఉన్నంత వరకు ఉచిత రేషన్ పథకంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. మాతృభాషలను కేంద్రం ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. తాను ఆంగ్ల భాషకు వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలన్నీ భారతీయ భాషల్లో ఉండాలని చెప్పారు. ఆ తర్వాతే ఆంగ్ల భాషలో ఉండాలని కోరారు. మాతృ భాష, సోదర భాష తర్వాతే ఇతర భాషలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. "చట్ట సభలకు ఎంపికైన వారు హుందాగా ప్రవర్తించాలి. సిద్ధాంతం నచ్చకపోతే నాయకులు పార్టీ మారవచ్చు. పార్టీ ద్వారా వచ్చిన పదవిని వదిలి వెళ్లాలి. కార్యకర్తలకు నేతలు నియమావళి రూపొందించాలి. రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకురావడానికి ప్రయత్నించాలి. రాజకీయాల్లో కులం, ధనం ప్రభావం తగ్గిపోవాలి. గుణం చూసి నాయకులకు ఓటు వేయాలి. మార్పు రాకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. దేశ ప్రతిష్ఠను నిలబెట్టాలంటే చెడు పోకడలను అడ్డుకోవాలి" అని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు.

# పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు

రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాచారమిచ్చారు. ఒడిశాలోని అన్ని ప్రధాన పట్టణాల మీదుగా రైళ్లు నడిచేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. బాదం పహాడ్, రూర్కెలా, బాలేశ్వర్, సోనేపుర్, దస్‌పల్లా, జునాగఢ్ రోడ్, సంబల్‌పుర్, కేందుఝుహర్‌గఢ్, పారాదీప్, భద్రక్, అనుగుల్‌బీ గుణుపుర్ నుంచి ప్రత్యేక రైళ్లు ప్రారంభమవుతాయని ఈస్ట్ కోస్ట్ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. సంధ్యా దర్శన్, బహుదా యాత్రకు వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లను నడిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి కూడా కొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వేడుకలు కొనసాగినన్నాళ్లు భక్తులతో పూరీ రైల్వే స్టేషన్ రద్దీగా మారే అవకాశమున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఫకువాల్ తెలిపారు. రైల్వేశాఖ తరఫున సుమారు 15 వేల మంది భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆనవాయితీ ప్రకారం జగన్నాథుడు సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి గుండిచా మందిరానికి మూడు వేర్వేరు రథాల్లో చేరుకుంటారు. ఆషాఢ శుక్లపక్షమి హరిశయన ఏకాదశి రోజున నిర్వహించే అపురూప ఘట్టం కోసం లక్షలాది మంది ఎదురు చూస్తుంటారు.

# జూలైలో తిరుమలలో విశేష ఉత్సవాలు

తిరుమల సూర్య వాస్తవం: తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై నెలలో జరగనున్న ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. జూలై 2న మతత్రయ ఏకాదశి.జూలై 11న మరీచి మహర్షి వర్ష తిరునక్షత్రం. జూలై 15న పెరియాళ్వార్ శాత్తుమొర. జూలై 16న శ్రీవారి ఆణివార ఆస్థానం. జూలై 17న తొలి ఏకాదశి. జూలై 21న గురు పూర్ణిమ, వ్యాస పూజ. జూలై 22న శ్రీ విఖనస మహాముని శాత్తుమొర. జూలై 31న సర్వ ఏకాదశి.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# ప్రైవేట్ స్కూల్లో యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడీ

* నోటీస్ బోర్డులో కనపడని ఫీజు వివరాలు, నియమ నిబంధనలు
* ప్రైవేటు పాఠశాలల తీరు నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ...?
* పెన్ -పెన్సిల్ తప్ప అన్ని స్కూల్లోనే తీసుకోవాలా...?



జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం: జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోంది. వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. పాఠశాలలకు ఆట స్థలం కాని కనీస మౌళిక వసతులు గాని లేవు. విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు, యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విదంగా దోపిడీ చేస్తున్నారు. ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.4వేల నుంచి రూ.8వేలు వరకు పుస్తకాల కోసం, యూనిఫాం కు రూ. 4 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఫీజులు ఏ క్లాస్‌కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి. కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే ఉంటారా వేచి చూడాలి.

### ప్రైవేట్ స్కూల్స్ లో కనపడని నిబంధనలు

ప్రైవేటు పాఠశాలలు కొన్ని నిబంధనల ప్రకారం నడవడం లేదు. పాఠశాలలకు మైదానాలు ఉండవు, రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు. అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు. రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు. చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు. ఉన్నా నామమాత్రమేనని పాఠశాలలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పిల్లల తల్లిదండ్రులని అడిగితే మా పిల్లలు స్కూల్లో చదువుతారు. కాబట్టి ఎవరి మీద కంప్లైంట్ ఇవ్వలేమని, మా పిల్లలు చదువులో స్కూల్లో ఇబ్బంది పడతారని భయపడి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రేషన్ బియ్యం దందాకి చెక్ పెడతారా!




జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం : ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ కేంద్రంగా నియోజకవర్గంలో రేషన్ బియ్యం దందా వ్యాపారానికి రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు పోటీ పడుతున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ పెద్దల అండదండలతో రేషన్ బియ్యం మాఫియా తమ హవా నడిపిస్తుంటుందని అందరికి తెలిసిన విషయమే. ప్రభుత్వం చౌకధరల డిపోల ద్వారా పేదలైన వారికి పట్టెడన్నం పెట్టాలనే ఆలోచనలతో సబ్సిడీ బియ్యం పంపిణీ చేస్తుంది. కానీ ఆ బియ్యం నాసిరకంగా ఉండడంతో చాలా మంది లబ్ధిదారులు రేషన్ బియ్యాన్ని తమ సమ్మతితో విక్రయించడంతో రేషన్ బియ్యం మాఫియా ఇదే అదునుగా చేసుకుని ఏకంగా రేషన్ షాపుల ద్వారా కూడా బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనితో ఇప్పుడు ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ రేషన్ బియ్యం అక్రమ దందా కోసం రాజకీయ పార్టీలో కొందరు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ రేషన్ బియ్యం మాఫియా జగ్గయ్యపేట పట్టణంలో, నియోజకవర్గంలో ముఠాలుగా నెల మొదలు కాగానే బయలుదేరుతున్నట్లు తెలుస్తోంది. మరో పక్క ఏపి పౌర సరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో తనిఖీలు చేస్తూ అక్రమ రేషన్ బియ్యం రవాణా పై ఉక్కుపాదం మోపుతున్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో రేషన్ బియ్యం కొనుగోలు, రవాణా చేయటానికి సంసిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. మరి సంబంధిత శాఖ మంత్రి తనిఖీల వల్ల అక్రమ రేషన్ బియ్యం రవాణా ఆగేనా లేక కొనసాగేనా...మరి ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డి.ఇ.ఎఫ్)తో కాలుష్య నియంత్రణ

**-యాడ్ బ్లూ (డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్) మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**




ఇబ్రహీంపట్నం, సూర్యా వాస్తవం: వాహనాల నుంచి వెలువడే కాలుష్య నియంత్రణకు ఎకో బ్లూ ట్రేడ్ మార్క్ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ను వినియోగించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామంలో ఎకో బ్లూ ట్రేడ్ మార్క్ యాడ్ బ్లూ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డి.ఇ.ఎఫ్) మొబైల్ వాహనాన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ వారి వాహనాల్లో డి.ఇ.ఎఫ్ ద్రావణాన్ని వినియోగించాలని కోరారు.వాహనాల నుంచి వెలువడే నైట్రోజన్ ఆక్సైడ్స్ (ఎన్.ఒ.ఎక్స్) వల్ల వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. వాహనం నుంచి కాలుష్యం వెదజల్లే ఎస్.సి.ఆర్ (సెలెక్టివ్ క్యాటిలైట్ రిడక్షన్) వద్ద డి.ఇ.ఎఫ్ ద్రావణాన్ని స్ప్రే చేయడంతో నైట్రోజన్ ఆక్సైడ్స్ అనే విషవాయువు వాటర్ వ్యాపర్, నైట్రోజన్ గా విడిపోయి కాలుష్యం చాలావరకు తగ్గిపోతుంది. వాహన చోదకులు డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ను వినియోగించి వాయు కాలుష్యాన్ని నియంత్రించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ



ఏలూరు జూన్ 30 (సూర్య వాస్తవం) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలులో భాగంగా వృద్ధాప్య పింఛన్లు జూలై మాసానికి సంబందించి రూ.4వేలు,గత మూడు నెలల ఏరియర్స్ రూ.3వేలు కలిపి మొత్తం 7 వేల రూపాయలు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో జూలై 1వ తేదీ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ఏలూరు జిల్లాలో 2.68 లక్షల మందికి రూ.182.73 కోట్లు పంపిణీ కి అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.సోమవారం ఉదయం 6 గంటలకు పార్టీ నాయకులు,మండల,గ్రామ వార్డునాయకులు,అభిమానులు అందరూ సమన్వయంతో సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి ఉదయం 6 గంటలకు ఒక పండుగ వాతావరణంలో అవ్వ తాతలకు పింఛన్లు పంపిణీ చేసి పించనుదారుల కళ్ళలో ఆనందాన్ని నింపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అంతా కలిసికట్టుకొని పెద్ద ఎత్తున కదిలి రావాలని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు.రేపు ఉదయం 6 గంటలకు నూజివీడు రూరల్ మండలం పోతురెడ్డిపల్లి గ్రామం,7:30 నిమిషాలకు నూజివీడు గాంధీనగర్లో,10 గంటలకు ఆగిరిపల్లి పట్టణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొనున్నారు.

# హాస్పిటల్‌లో దర్శనమిస్తున్న జగన్ నవరత్నాలు




జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం: జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలంలోని చిట్యాల గ్రామంలో ప్రైమరీ హాస్పిటల్‌కు ఉన్న జగన్ నవరత్నాలు ఇంకా దర్శనమిస్తున్నాయి అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామస్తులు ప్రభుత్వ అధికారుల తీరును తప్పుపట్టారు. ఇంకా వాటిని తొలగించక పోవడంతో అసలు అక్కడ ఏం జరుగుతుందో అని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.


# గుంటుపల్లికి విచ్చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

## ఘనంగా స్వాగతించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



ఇబ్రహీంపట్నం, సూర్యా వాస్తవం: తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదివారం నాడు గుంటుపల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పల్లా శ్రీనివాసరావు ని ఘనంగా స్వాగతించారు. గుంటుపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి సూరిబాబు నివాసంలో వారు సమావేశమయ్యారు. ముందుగా విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు చర్చించారు. పల్లా శ్రీనివాసరావు కి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం



అమరావతి జూన్ 30 (సూర్య వాస్తవం) : కూటమి ప్రభుత్వం మొదటి నెల నుంచే ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు పింఛను పెంపు తొలి నెల నుంచే అమలు చేయడం జరిగింది.జులై 1న రాష్ట్ర వ్యాప్తంగా 65.31 లక్షల మందికి పింఛన్ల పంపిణీ చేయనున్నారు. జులై 1 న స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గంలోని పెనుమాకలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు నేరుగా ఫించను పంపిణి చేయనున్నారు. మొత్తం 28 విభాగాలకు చెందిన లబ్దిదారులకు పెంచిన పింఛన్లు పింఛను పెంచడంతో పాటు గడిచిన మూడు నెలలకు కూడా పింఛను పెంపును ముఖ్యమంత్రి వర్తింపు చేసారు. పెరిగిన పింఛను రూ.4000, గత మూడు నెలల సొమ్ము రూ.3000 కలిపి రూ.7000 ప్రభుత్వం జులై 1 న ఇవ్వనుంది. వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్య కారులు, కళా కారులు, డప్పు కళాకారులు, ట్రాన్స్ జెండర్స్ వంటి వారికి ఇకపై రూ.4000 పింఛను, దివ్యాంగులకు రూ.3000 నుంచి ఒకేసారి రూ.6000 చేసిన కూటమి ప్రభుత్వం. తీవ్ర అనారోగ్యంతో ఉండే వారికి ఇచ్చే పింఛను రూ.5000 నుంచి రూ.15000 చేస్తూ నిర్ణయం.ఈ విభాగంలో పింఛను పొందే వారి సంఖ్య 24318 మందిగా ఉంది పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల అదనపు ఖర్చు పడుతుంది పింఛన్ల కోసం రూ.4,408 కోట్లు ఒక్క రోజులో నే ప్రభుత్వం పంపిణీ చేస్తుంది . గడిచిన మూడు నెలలకు కలిపి పెంచిన మొత్తం ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1650 కోట్లు అదనపు ఖర్చు వస్తుంది. ఏడాదికి ఇకపై పింఛన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు ప్రభుత్వం చేయబోతున్నది.

# యంఎల్ఏ ను సన్మానించిన మైదుకూరు తాలూకా యన్జీవో లు



మైదుకూరు, సూర్య వాస్తవం : ఇటీవల జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఎన్నికైన పుట్టా సుధాకర్ యాదవ్ ని మైదుకూరు తాలూకా ఏపియన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య,కోశాధికారి లక్కినేని బాబులు మరియు తాలూకా కార్యవర్గం బృందం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించి హృదయ పూర్వక అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైదుకూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, రాఘవయ్యలు మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నిక కావడం వలన మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు మరింతగా ముందుకు సాగుతుందని, మైదుకూరు నియోజకవర్గం ప్రజల అవసరాలు తీర్చడం ద్వారా సుస్థిరమైన మార్పులు తీసుకరాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మైదుకూరు తాలూకాలో అసోసియేషన్ కు భవనం లేనందున వెంటనే స్థలం ఏర్పాటుకు, భవన నిర్మాణానికి సహకరించాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు, అందులకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏపియన్ జిల్లా ఏపియన్జీవో అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్,సెక్రటరీ డి.రవికుమార్, కోశాధికారి నిత్యపూజయ్య, సహధ్యక్షుడు తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు బాల పుల్లయ్య, పద్మనాభం, శ్రీనివాసులు వారి కార్యవర్గం, మైదుకూరు తాలూకా ఉపాధ్యక్షులు పెంచల్ రెడ్డి, రామ గుప్తా, ప్రభాకర్, రాజన్న,సంయుక్త కార్యదర్శి రామ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఏపియన్ జీవో నాయకునికి సన్మానం



మైదుకూరు, సూర్య వాస్తవం: మైదుకూరు తాలూకా ఏపి యన్జీవో అసోసియేషన్లో లో సంబటూరు చెంద్రాయుడు తాలూకా సంయుక్త కార్యదర్శిగా (జాయింట్ సెక్రటరీ )గా పనిచేస్తున్నారు, ప్రస్తుతం ఆర్ఇ ఎస్ జూనియర్ కాలేజీ ఖాజీపేట యందు ఉద్యోగం చేస్తూ పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా అందరి మన్నలను పొందారని ఏపియన్జీవో అసోసియేషన్ మైదుకూరు తాలూకా ప్రసిడెంట్ గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య కోశాధికారి లక్కినేని బాబు లు పేర్కొన్నారు. ఖాజీపేట జూనియర్ కాలేజీ లో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతనజరిగిన ఈ కార్యక్రమంలో సంబటూరు చెంద్రాయుడు గురించి మైదుకూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు చంద్రామౌళి, రాఘవయ్యలు మాట్లాడుతూ యన్జిఓ అసోసియేషన్ తరుపున ఉద్యోగులకు అవసరమైన మేరకు సహాయా సహకరాలు అందించాడని వారు తెలియజేశారు. అసోసియేషన్ కార్యక్రమాలలో భాగంగా ముందు ఉండేవాడని వారు చెంద్రాయుడు సేవలను కొనియాడారు. తరవాత సంబటూరు చెంద్రాయుడుని పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపియన్జీవో జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, స్టేట్ వైస్ ప్రసిడెంట్ వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి రవికుమార్, కోశాధికారి నిత్య పూజయ్య, పద్మనాభం, నాగలక్ష్మిరెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డి, అడ్మినిట్రేటర్ ఆఫీసర్( ఏఓ )వెంకటరెడ్డి, లెక్చరర్స్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, చెంద్రాయుడు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## మన్ కి బాత్ కార్యక్రమం బోయినపల్లి గ్రామంలో స్థానికులతో

# కలిసి పాల్గొన్న పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట డివిజన్, సూర్య వాస్తవం : రాజంపేట మండలం బోయినపల్లి గ్రామంలో స్థానిక చేనేత కార్మికులతో కలిసి ప్రధానమంత్రి మనసులో మాట మన్ కీ బాత్ కార్యక్రమం దూరదర్శన్ వారి సహకారంతో ప్రత్యక్ష ప్రసారం అటు నరేంద్ర మోడీ ప్రసంగం ఇటు స్థానిక ప్రజల ప్రత్యక్ష ప్రసారం రెండువైపుల నుండి జరిగినది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద ఒక్క మన రాజంపేట మాత్రమే ఈ ప్రత్యక్ష ప్రసారం అవకాశం కల్పించిన కేంద్ర రాష్ట్ర పార్టీకి మొదటగా కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రతినెల చివరి ఆదివారం తన మనసులో మాట కార్యక్రమం ద్వారా దేశ నలుమూలల ప్రజలు వివిధ వృత్తులు వారు కళాకారులు ఇలా అందర్నీ ప్రేరేపిస్తూ ప్రోత్సహిస్తూ భారత పౌరులుగా మన వంతు కర్తవ్యం గా ఏం చేయాలో ఒక్కొక్క ఎపిసోడ్లో చెప్తూ వస్తున్నారు. ఈరోజు జరిగిన ఎపిసోడ్లో ప్రతి ఒక్కరికి తల్లి పైన ప్రేమ ఉంటుంది ఆ ప్రేమను ఎలా వ్యక్తపరచాలో మనకు సందర్భం రాదు ఎందుకంటే తల్లికి మించిన ప్రేమ అభిమానం మరొకటి ఉండదు ఎవరికైనా కూడా అందుకు భారతదేశ పౌరులు అందరు కూడా తమ తల్లి పేరుతో ఒక చెట్టును నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే మన మన్ కీ బాత్ కార్యక్రమం కూడా కువైట్ దేశంలో అరగంట రేడియో ద్వారా ప్రసారం చేయడం చాలా మంచి పరిణామం అని వారన్నారు అలాగే దుబాయిలో మన యోగ దినోత్సవం పురస్కరించుకొని వారు ఆ ప్రాంతంలో యోగా చేయడం అలాగే మనం అరకులో పండించే కాఫీ గురించి ప్రస్తావించడం కేరళ రాష్ట్రంలో వర్షాకాలం వచ్చిందంటే మనందరికీ గుర్తొచ్చేది గొడుగు కేరళ రాష్ట్రంలో ఒక తెగవారు ప్రత్యేకమైన గొడుగులు తయారుచేసి అమ్ముతున్నారని అభి ఆన్లైన్లో కూడా దొరుకుతున్నాయని ప్రతి ఒక్కరూ వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమం లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ .పాపయ్య బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి రైల్వే కోడూరు హెూ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్ బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రమణాచారి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్య చంద్ర బిజెపి నాయకులు కే శ్రీనివాసులు స్థానిక బోయినపల్లి ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా

# సాధు గోపాలకృష్ణ, పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణం



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక యర్రగుంట్ల రోడ్డు లోని రెడ్ల కళ్యాణ మండపంలో ఆదివారం రోటరీ క్లబ్ డిస్టిక్ 3160 గవర్నర్ గా సాధు గోపాలకృష్ణ, రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు అధ్యక్ష, కార్యదర్శులు, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా మాజీ వరల్డ్ రొట్రాక్ట్ చైర్మెన్ రవి వడ్లమాని విచ్చేసి డిస్టిక్ గవర్నర్ గా సాధు గోపాలకృష్ణతో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే డిస్టిక్ గవర్నర్ సాదు గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ సేవలు డిస్టిక్ లో సంఘ సేవ చేయడానికి తన వంతు ప్రయత్నిస్తానని తెలిపారు అలాగే మాజీ గవర్నర్ మణిక్ పవర్, వేమన సతీష్ ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ నుండి అసిస్టెంట్ గవర్నర్ గా మల్లికార్జున మరియు నూతన అధ్యక్షులు బాల సూర్యరావు, కార్యదర్శి శ్రీధర్ శర్మ, నూతన మిడ్ టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు తుకారం, కార్యదర్శి రాజు ప్రమాణస్వీకారం మహోత్సవంలో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ రాంప్రసాద్ రెడ్డి మాజీ కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, ప్రభు, తాండవ కృష్ణ, జాకీర్ అహ్మద్, కేటీరెడ్డి, డిస్టిక్ మీడియా చైర్మన్ అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తాము వారి పక్షాన చేసే పోరాటంలో ఐనా మద్దతివ్వాలి

## – మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రజలు తాము వారి పక్షాన చేసే పోరాటంలో ఐనా మద్దతివ్వాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వసంత పేటలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము ఓడామని, ప్రజలు మోసపోయారని, తాము ప్రజల తరపున పోరాటం చేస్తే, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైందని, కానీ ప్రజలు మాత్రం టిడిపి కూటమి ప్రభుత్వం చేతిలో మోసానికి గురయ్యారని, నూతనంగా ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటైన టిడిపి కూటమి ప్రభుత్వాన్ని తాను కనీసం సంవత్సరం రోజుల పాటు విమర్శించకూడదని అనుకున్నామని, కానీ మెగా డీఎస్సీ, ఫించన్ల విషయంలో ప్రజలను మోసం చేస్తే ప్రశ్నించాల్సి వచ్చిందని వివరించారు. వృద్ధాప్య, వితంతు ఫించన్లు 4000 రూపాయలకు పెంచడంతో పాటు, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో బకాయి కలిపి 7000 అందిస్తామని తెలిపారని, వారికి ఇవ్వడం ఆనందకరమన్నారు. వికలాంగుల ఫించన్ కూడా 6000 కు పెంచి, మిగిలిన బకాయి, అదేవిధంగా మంచానికే పరిమితమైన వారికి 10,000 రూపాయలు, డయాలసిస్ పేషంట్లకు 15,000 ఏప్రిల్ నుంచి బకాయిలు కూడా అందించాలని డిమాండ్ చేశారు. ఫించనర్స్ ను తొలి మోసం చేశారని, అదేవిధంగా డీఎస్సీ క్రింద 50,000 ఉద్యోగాలు భర్తీ చేయాల్సి వుండగా జగన్ గతంలో వదిలిన 6000 డీఎస్సీ పోస్టులకు 10000 కలిపి వదలడం నిరుద్యోగ యువతకు చేసిన మోసమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు పాల్గొన్నారు.

## సూర్య వాస్తవం రాయలసీమ

### కడప, అనంతపురం, చిత్తూరు

# కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

## –కాంగ్రెస్ నేత తులసిరెడ్డి



కడప బ్యూరో సూర్య వాస్తవం : కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ రాష్ట్ర విభజన సమయంలో చట్టంలో చేర్చిందన్నారు. ఏపీలో 2014, 19 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే స్టీల్ ప్లాంట్ పూర్తయ్యేదన్నారు. కడప జిల్లాలో అన్ని వనరులు ఉన్నాయని, ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే స్టీల్ ప్లాంట్ నిర్మించాలన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



తిరుమల, సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సభ్యులతో ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ వెలుపల మీడియాతో మాట్లాడుతూ గెలిపించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# పండుగాగ లక్ష్మీదేవి పదవి విరమణ

* ఈ ఓ ఆర్ డి శశికళ
* పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్



గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం : గుంతకల్లు నియోజవర్గం పామిడి పంచాయతీలో పనిచేస్తున్నటువంటి. పారిశుద్ధ కార్మికురాలు ఎం లక్ష్మీదేవి పదవి విరమణ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్.సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. ఈ ఓ ఆర్ డి శశికళ. మరియు చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవ జీవితంలో ఉద్యోగం రావడం ఎంత ముఖ్యమో. పదవి.విరమణ కూడా అంతే ముఖ్యము. సిబ్బంది ఆధ్వర్యంలో అందరూ కలిసి పండుగల చేసుకోవడం ఒక వరం ఎందుకంటే మన పామిడి.గ్రామంలో దాదాపు 30 సంవత్సరాలు నుంచి అందరికీ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ అందరిని మనసులు దోచుకున్నటువంటి ఎం లక్ష్మీదేవి పదవి విరమణ త్వరగా వచ్చినందుకు ఎందుకంటే ఈమె అందరితోనూ ఆప్యాయంగా ఉండటమే గాక ప్రతి ఒక్కరూ ఎన్ని ఆటుపోట్లు పెట్టినా భూదేవి తరువాత తల్లి లాంటిది పారిశుద్ధ కార్మికురాలు.లక్ష్మీదేవి ఎంతోమంది ఎన్నో రకాలుగా ఎన్ని ఇబ్బందులు గురిపెట్టిన బేబీ పట్టించుకోకుండా కచ్చితంగా డ్యూటీ కి వచ్చి తను పను తాను చేసుకుని పోయేది ఈమధ్య కాలంలో ఆరోగ్యం సరిగ్గా లేనందున వజ్రకరూరులో ఉన్నప్పుడు వారి కుమారులు మా అమ్మకు ఇబ్బంది ఉందని చెప్పిన వెంటనే పై అధికారులు స్పందించి ఇక్కడకు మరల ట్రాన్స్ఫర్. చేయించుకున్నాము ఎంత మంచి మనసుంటే మరల ఆమె కావాలని మేము తెప్పించుకున్నామంటే మంచితనం ఎంతవరకు ఉందో చెప్పగానే అందరికీ తెలిసినదని ఆమె సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో.మెప్మా చంద్ర శ్రీనివాసులు. మైనుద్దీన్ భాష. అబ్దుల్ హుస్సేన్.సాకే ఓబ్లేష్.పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బలిజేపల్లి వారి అద్భుత సృష్టి సత్య హరిశ్చంద్ర

## - ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

మైదుకూరు సూర్య వాస్తవం : తెలుగులో వచ్చిన వందలాది నాటకాల్లో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్య హరిశ్చంద్ర మేల్బంతని, ఈ నాటకానికి ఉన్నంత గౌరవం తెలుగు నాటకాల్లో మరొక నాటకానికి లేదంటే అతిశయోక్తి కాదని, అది బలిజేపల్లి వారి అద్భుత సృష్టి అనివైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు.వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో ఆదివారం బలిజేపల్లి వారి 71వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఈనాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం హరిశ్చంద్ర పద్యాలు పాడని వారు కనిపించరని అన్నారు.తెలుగు విశ్రాంత అధ్యాపకులు జీవకళ సత్యనారాయణ ప్రసంగిస్తూ బలిజేపల్లి వారు నాటకం రాసి వంద సంవత్సరాలు పైబడిన ఇప్పటికీ ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట హరిశ్చంద్ర ప్రదర్శింప బడందే సూర్యోదయం జరగదనే ధీమా వ్యక్తం చేశారు. మొదట రచయితల సంఘం వారు బలిజేపల్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హరిశ్చంద్ర నాటకం లో ప్రధాన పాత్రలు పోషించి ప్రేక్షక ఆదరణ పొందిన కళాకారులు తక్కోలు సుబ్బన్న, వలసిగాండ్ల సుధాకర్, భూమి రెడ్డి



స్వరూపారాణి, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, శూలం పోలయ్య లను ఘనంగా సత్కరించారు. తర్వాత ప్రసిద్ధ రంగస్థల కళాకారులు మందల మురళి, బ్యాంకు గంగయ్య, బాల ఓబయ్య, రామసుబ్బయ్య హరిశ్చద్ర నాటకం లోని పద్యాలను రాగయుక్తంగా ఆలపించారు. కార్యక్రమంలో జ్యోతి జార్జి, సంటెన్న,చెన్నయ్య, హరి పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు ఆదివారం ప్రొద్దుటూరు హిందూ సంస్కృతి సంఘాల (ఏబివిపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ శివ సంఘం) ఆధ్వర్యంలో 6వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన నంద్యాల వరదరాజులరెడ్డికి అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున రావు, చీతీరాల నాగార్జున రావు, బిజెపి నాయకులు గొర్రె శ్రీనివాసులు, నరేంద్ర, నాగమునిరెడ్డి, వంకదార వీరభద్రయ్య, ప్రముఖ వైద్యులు లక్ష్మి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు. ఫించనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో ఉన్న ప్రొద్దుటూరు తాలూకా పెన్షనర్స్ అసోషియేషన్ వారు 6వసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన నంద్యాల వరదరాజులరెడ్డికి ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, అసోషియేషన్ ప్రెసిడెంట్ చెన్నారెడ్డి, సెక్రెటరీ వెంకటయ్య యాదవ్, ట్రెజరర్ దొడ్ల లక్ష్మన్న, ప్రముఖ కంటి వైద్య నిపుణులు



రామామునిరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ దస్తగిరిరెడ్డి, విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

తవణంపల్లె, సూర్య వాస్తవం: పూతలపట్టు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆర్టీసీ బస్సు సర్వీసులు లేదన్న విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మోహన్ కు ప్రజలు తెలిపారు. ఈ విషయంపై ఆయన వెంటనే దృష్టి పెట్టి ఆదివారం పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, ఏ.గొల్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ఆయన ప్రారంభించారు. తమ నియోజకవర్గంలో కాణిపాకం దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటని అలాంటి పుణ్యక్షేత్రానికి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సు సర్వీసు తీసుకురావడం తనకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. సుమారు పదేళ్ళ తర్వాత కాణిపాకం-బంగారుపాళ్యం (వయా) అరగొండ, ఏ.గొల్లపల్లె మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించి గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యను ఎమ్మెల్యే మురళిమోహన్ పరిష్కరించారు. ఆ తర్వాత పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ ప్రయాణికులతో నిండిన ఆర్టీసీ బస్సును డ్రైవ్ చేస్తూ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారు. అనంతరం స్వయంగా బస్సు టిక్కెట్ కొని ప్రయాణికులతో కలిసి ప్రయాణం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన తర్వాత ప్రయాణికుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ.గొల్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రసంగిస్తూ.. నేను అందరిలా ప్రజాప్రతినిధిని కాదని, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తినని చెప్పారు. ఐదేళ్లపాటు మీతో ఇలాగే కొనసాగుతానని ఆయన తెలిపారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి ప్రజలు తీసుకుని రావచ్చని, తనే నేరుగా పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారు. తనకు ఎమ్మెల్యే హోదా ప్రజలు ఇచ్చారని, వారి శ్రేయస్సు పరమావధిగా శిరసా




వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడు ఉంటానని చెప్పారు. దాదాపు పదేళ్ళుగా ఏ.గొల్లపల్లె సమీప ప్రాంతాల ప్రజలు బస్సు సర్వీసు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి రాగానే వెంటనే ఆర్టీసీ అధికారులకు చెప్పి బస్సు సర్వీసును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే మహిళలు, విద్యార్థులు, ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మురళిమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, నిబద్ధత గల ఉపాధ్యాయులు కుళ్లాయప్ప

పోరుమామిళ్ల సూర్య వాస్తవం : నిబద్ధతగల ఉపాధ్యాయుడుగా,సంఘ నాయకుడుగా కుళ్లాయప్ప సేవలు అభినందనీయమని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. మండలంలోని క్రిష్ణంపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో సోషియల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవీవిరమణ చెందిన సందర్భంగా ఆదివారం జి.పి.కుళ్లాయప్ప సన్మానకార్యక్రమం రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ,35 సంవత్సరాల సర్వీసులో ఎందరో విద్యార్థుల ను తీర్చిదిద్ది మంచి ఉపాధ్యాయుడు గా పేరు పొందారన్నారు. ఎస్టీయులో జిల్లా ఉపాధ్యక్షుడుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేశాడన్నారు.వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయుడుగా పేరు పొందారన్నారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పోరుమామిళ్ల రీజియన్ పరిధిలోని కలసపాడు, ఎస్ఎకాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండలాల ఎస్టీయు నాయకులు కుళ్లాయప్పను శాలువా, పూలమాల, బహుమతులతో ఘనంగా సన్మానించి, బ్యాండు మేళాలతో ఊరేగింపుగా ఇంటి వరకు తీసుకువెళ్లి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో



కాశినాయన, గోపవరం ఎంఇవోలు ఓ.నిర్మలమ్మ, పి.రఘురాములు, ఎస్టీయు రాష్ట్రకార్యవర్గ సభ్యులు సురేష్ బాబు, రమణారెడ్డి, బాలగంగిరెడ్డి,రషీద్ ఖాన్, జిల్లాప్రధానకార్యదర్శి ఎన్.సంగమేశ్వరరెడ్డి, రాష్ట్రకౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కుందా భాస్కర్, శంకరయ్య, వాకా చంద్రశేఖర్, ఈరి, బాలరాజు, సుబ్బారెడ్డి, నాలుగు మండలాల ఎస్టీయు కార్యకర్తలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,కుళ్లాయప్ప బంధుమిత్రులు పాల్గొన్నారు.


# అంబటి... ఇది నీ సబ్జెక్ట్ కాదు: మంత్రి అచ్చెన్నాయుడు

పోలవరం సూర్య వాస్తవం : పోలవరం ప్రాజెక్టు గురించి చంద్రబాబుకు కూడా అర్థం కాలేదన్నమాట అంటూ వైసీపీ నేత, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. అంబటి... నీకూ చంద్రబాబు గారికి పోలికా? అంటూ మండిపడ్డారు. “అసలు నీకు టీఎంసీ అంటే ఏంటో తెలుసా? కాఫర్ డ్యామ్ ఎందుకు కడతారో తెలుసా? కాఫర్ డ్యామ్ ఉపయోగం తెలుసా? నిర్మాణ పనులు పూర్తయ్యేవరకు నదీ ప్రవాహాన్ని మళ్లించడానికే కాఫర్ డ్యామ్ కడతారు. నదీ ప్రవాహం మళ్లింపునకు కాఫర్ డ్యామ్ ఒక్కటే పరిష్కారం కాదని, కాఫర్ డ్యామ్ లేకుండా పోలవరం కడతామని కేంద్రం చెప్పిన విషయాన్నే చంద్రబాబు చెప్పారు” అంటూ అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. “అయినా ఇది నీ సబ్జెక్ట్ కాదు... నీకు తెలిసిన విద్యలు వేరే ఉన్నాయి.. అన్నింట్లో దూరి అభాసుపాలవ్వకు... మళ్లీ సంజన దగ్గరకు వెళ్లి తలంటు పోసుకోవాలి!” అంటూ సెటైర్లు వేశారు.




# తవణంపల్లి నూతన ఎస్ఐగా ఎం. అనిల్ కుమార్

తవణంపల్లి, సూర్య వాస్తవం: తవణంపల్లి మండలానికి జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాలు మేరకు తవణంపల్లి పోలీస్ స్టేషన్ నందు ఆదివారం ఉదయం 10.10 గంటలకు ఎం.అనిల్ కుమార్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే భాదితులకు త్వరగా న్యాయం జరిగేలా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా విధులు నిర్వహిస్తానని, దళారులను నమ్మవద్దని చెప్పారు. ఎం.అనిల్ కుమార్ ఇంతకు ముందు చిత్తూరు జిల్లా లో చిత్తూరు వన్ టౌన్, ఎన్ ఆర్ పేట, పెనుమూరు పోలీస్ స్టేషన్ లలో ఎస్.బి చిత్తూరు నందు విధులు నిర్వహించారు. చిత్తూరు జిల్లా గురించి అవగాహన కలిగి ఉండడంతో శాంతి భద్రతల దృశ్య నిఘా పెంచుతామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.



# శ్రీవారి సేవలో టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్



తిరుమల, సూర్య వాస్తవం: టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ వెంకటేశ్వర స్వామిని ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ వెలుపల మీడియాతో మాట్లాడుతూ టీ20 ప్రపంచకప్ విజయంతో140 కోట్ల మంది భారతీయులు గర్వపడేలా చేశారన్నారు.రాహుల్ ద్రవిడ్, రోహిత్ శర్మ, టీమ్ ఇండియాకు నా ప్రత్యేక అభినందనలు అన్నారు. కోహ్లి, రోహిత్ శర్మ ప్రపంచకప్ సాధించిన తర్వాత టీ20కి రిటైర్మెంట్ ప్రకటించడం చాలా సముచితం అన్నారు.వన్డే, టెస్టు క్రికెట్‌లో రోహిత్, కోహ్లి తమ ప్రత్యేక పాత్రలను పోషించి జట్టును విజయపథంలో నడిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

# అంగనవాడి సమస్యలు పరిష్కరించండి

## పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్‌కు సిఐటియు వినతి



పూతలపట్టు, సూర్య వాస్తవం: పూతలపట్టు నియోజకవర్గంలో గల అంగన్వాడీల సమస్య పరిష్కారం కోసం శాసనసభలో కృషి చేయాలని ఆదివారం పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ కు సిఐటియు ఆధ్వర్యంలో బంగారుపళ్యం ప్రాజెక్టు, ఐరాల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆదివారం చిత్తూరు నందు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, జిల్లా కార్యదర్శి షకీలా, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మి, మమతలు మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీలను సభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దుచేసి ఒకే యాప్ ను పెట్టాలని, గ్రాటివిటీ అమలు చేయాలని, తదితర సమస్యలతో పాటు యాదమరి మండలంను గతంలోలాగా చిత్తూరు ప్రాజెక్ట్‌లోనే ఉండేలా చూడాలని తెలిపారు. బంగారుపళ్యం రావడానికి అధిక ఆర్థిక ప్రయాసతో కూడుకున్న పరిస్థితని తెలిపారు. వేతనాలు ఇచ్చేది అంతంత మాత్రమే కాబట్టి మా అంగన్వాడీల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చిత్తూరు ప్రాజెక్ట్ లో కలపాలని కోరారు. ప్రాజెక్టుల్లో అధికారులు వర్కర్లపై పెడుతున్న వేధింపులపై దృష్టి పెట్టాలని కోరారు. సమస్యలు విన్న శాసనసభ్యులు మురళీమోహన్ మీ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం చేస్తానని, శాసనసభలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ అన్ని మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

### ఇసుక లోడింగ్, రవాణా చట్ట రీత్యా నేరం

తూర్పుగోదావరి సూర్య వాస్తవం: ఇసుక నిలువల నుండి ఎవరైనా ఇసుక లోడింగ్, రవాణా చేయుట చట్ట రీత్యా నేరమని ఎవరైనా రవాణా చేసినచో అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని తూర్పుగోదావరి జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి యం. సుబ్రహ్మణ్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లా లోని 7 ఇసుక నిలువల డిపో నందు వర్షా కాలం నిమిత్తం ఇసుక నిలువ ఉంచడం జరిగిందని, సదరు ఇసుక నిలువల నుండి ఎవరైనా ఇసుక లోడింగ్ మరియు రవాణా చేయుట చట్ట రీత్యా నేరం ,రవాణా చేసినచో చట్ట పరమైన చర్యలకు అర్హులని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక లారీ ఓనర్స్ మరియు డ్రైవర్లు గమనించాలని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి యం.సుబ్రహ్మణ్యం ఆ ప్రకటనలో తెలిపారు.

# సినిమా

## జెట్ ఫైటర్ అవ్వాలనుకున్న కల్కి హీరోయిన్..



బాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో దిశా పటానీ ఒకరు. తెలుగులో లోఫర్ సినిమాతో కథానాయికగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత బాలీవుడ్ షిఫ్ట్ అయి వరుస హిట్స్ అందుకుంది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న కల్కి 2898 ఏడి చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా వరల్డ్ లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత కోలీవుడ్ స్టార్ సూర్య నటిస్తున్న కంగువా సినిమాతో అలరించడానికి రెడీ అవుతుంది. దీంతో దిశాకు సౌత్ ఇండస్ట్రీలో మంచి ఫాలోయింగ్ రానున్నట్లు తెలుస్తోంది. అయితే దిశా పటానీ సినిమాల్లోకి అనుకోకుండా వచ్చిందట. సినిమాల్లోకి రావడానికి తన డ్రీమ్ త్యాగం చేయాల్సి వచ్చిందట. సిని. దిశా పటానీ తండ్రి పోలీస్ అధికారి, తల్లి హెల్త్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్. ఇక అన్న లెఫ్ట్ నెంట్ కల్నల్. అతడి స్ఫూర్తితోనే దేశ సేవలో భాగమవ్వాలనుకుందట. అందుకే ఆర్మీలో ఫైటర్ జెట్ నడిపే పైలెట్ కావాలనుకుందట. అందుకు అవసరమైన శిక్షణ కూడా తీసుకుందట. అలాగే రాత పరీక్షకు కూడా సిద్ధమయ్యింది. కానీ ఫిట్నెస్ పరంగా ఆ ఉద్యోగానికి కావాల్సినంత ఫిట్ గా ఉండకపోవడంతో తన డ్రీమ్ మధ్యలోనే వదిలేసిందట. ఆ తర్వాత సినిమాలపై ఆసక్తి రావడంతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినట్లు చెప్పుకొచ్చింది. జెట్ ఫైటర్ కావాలనుకున్న నటి ఇప్పుడు హీరోయిన్ అయ్యింది.

## బ్లాక్ డ్రెస్‌లో అందమైన నిధి..



తెలుగు సినీ ప్రియులకు పరిచయం అవసరం లేని హీరోయిన్ నిధి అగర్వాల్. అందం, అభినయంతో కుర్రకారును కట్టిపడేసిన ఈ బ్యూటీకి ఇప్పటివరకు సరైన హిట్టు రావడం లేదు. తొలి సినిమాతోనే కుర్రకారును పడగొట్టిన నిధికి సోషల్ మీడియాలో ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ఈ అమ్మడు నటిగా కెరీర్ స్టార్ట్ చేసి ఏడేళ్లు దాటిపోయింది. అయినా ఇప్పటివరకు కేవలం ఏడు సినిమాల్లోనే నటించింది. కానీ ఒక్క మూవీ కూడా సూపర్ హిట్ కాలేకపోయింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో నటించి అలరించింది. 2018లో సవ్యసాచి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ బ్యూటీ డిజాస్టర్ కావడంతో నిధికి అంతగా గుర్తింపు రాలేదు. తర్వాత మిస్టర్ మజ్నుతో మరోసారి పలకరించినా అంతగా క్రేజ్ మాత్రం రాలేదు. ఇక ఆ తర్వాత ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ బ్యూటీ క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. కానీ ఊహించినంతగా అవకాశాలు మాత్రం రాలేదు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. కానీ ఈ సినిమా రోజు రోజుకు మరింత ఆలస్యమవుతుంది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. నెట్టింట యాక్టివ్ గా ఉండే ఈ భామ.. ఇప్పుడు బ్లాక్ డ్రెస్‌లో అదరగొట్టింది. నిషా చూపులతో చంపేస్తుంది ఈ వయ్యారి.

## సింగర్ సునీత కుమార్తెను లేటెస్ట్‌గా చూశారా..?



సింగర్ సునీత గురించి తెలుగు జనాలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అద్భుత గాత్రంతో శ్రోతలను సమ్మోహనపరచడంలో ఆమె ముందు ఉంటారు. ఎన్నో రివార్డులు, అవార్డులు ఆమెకు దాసోహమయ్యాయి. కేవలం సింగర్ మాత్రమే కాదు.. తను ఫేమస్ డబ్బింగ్ ఆర్టిస్ట్ కూడా. చాలామంది పేరు మోసిన హీరోయన్లకు సునీత డబ్బింగ్ చెప్పారు.. చెప్తున్నారు. ఇక పాటల కార్యక్రమాలకు ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ.. యువ గాయనీగాయకులు మెంటర్‌గా మారారు. ఎంత కీర్తి ఆమెకు వచ్చినా.. సునీత అంటే తొలుతు గుర్తుకువచ్చేది గులాబీ చిత్రంలోని "ఈ వేళలో నీవు" సాంగ్. ఇండస్ట్రీలో ఆమెకు తొలి సాంగ్ కూడా ఇదే. ఆ తర్వాత ఆమె జర్నీ నాన్ స్టాప్‌గా సాగుతూనే ఉంది. ఇక పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. సునీత మొదటి భర్తతో చాలా ఏళ్ల క్రితమే విడాకులు తీసుకున్నారు. 3 సంవత్సరాల క్రితం.. ఆమె మ్యాంగో మీడియా గ్రూప్ ఎండీ రామ్‌ను ద్వితీయ వివాహం చేసుకున్నారు. సునీతకు తొలి భర్తతో తనయుడు ఆకాష్, కుమార్తె శ్రేయ ఉనరారు. సునీత కుమారుడు ఆకాష్ సర్కార్ నౌకరి అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి పర్వాలేదనిపించాడు. త్వరలో మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇకపోతే సునీత తనయ శ్రేయ.. కూడా తన అమ్మలాగే ఎంతో బ్యూటిఫుల్‌గా ఉంది. ప్రజంట్ ఫారెన్‌లో ఉన్నత చదువులు చదువుతున్న శ్రేయ.. నాగచైతన్య హీరోగా వచ్చిన సవ్యసాచి సినిమాలో టిక్ టిక్ టిక్ అనే పాట పాడింది. శ్రేయ గాత్రం కూడా అమేజింగ్ అంతే.. తన ఇన్ స్టాలో పేజీలు పలు సాంగ్స్ పాడుతూ వీడియోలు కూడా పోస్ట్ చస్తోంది. అమ్మ నుంచి అందాన్ని, అంతే వినసొంపైన గాత్రాన్ని పొందిన శ్రేయ.. మున్ముందు సింగర్‌గా రాణించడం పక్కా అనిపిస్తోంది. అయితే తను హీరోయిన్ అయితే ఎంకరేజ్ చేస్తామని నెటిజన్స్ కామెంట్స్. మరిశ్రేయ మనసులో ఏముందో.

# ఆరోగ్యం

## ఈ గింజలను ఇలా తింటే పొట్ట తగ్గడం ఖాయం..!



చియా సీడ్స్.. ఇటీవలి కాలంలో బాగా పాపులర్ ఫుడ్ ఐటమ్‌గా మారిపోయాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ఆరోగ్యకరం. ఇందులో ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్, జింక్, ఫాస్పరస్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది బరువు తగ్గడానికి, బొడ్డు కొవ్వును కరిగించడానికి చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువ సమయం పాటు పొట్ట నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కొవ్వును కాల్చే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. బరువు తగ్గడానికి చియా సీడ్స్ అనేక విధాలుగా ఆహారంలో చేర్చుకోవచ్చు.బరువు తగ్గడానికి చియా గింజల నీరు: బరువు తగ్గడానికి చియా గింజల నీటిని తీసుకోవచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే పరగడుపున దీన్ని సేవించండి. ఈ నీటిని రోజూ తీసుకోవడం వల్ల చాలా వరకు బరువు తగ్గవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ స్మూతీ: బరువు తగ్గడానికి చియా విత్తనాలను స్మూతీస్‌లో ఉపయోగించవచ్చు. దీని కోసం మీకు ఇష్టమైన పండ్లు, పెరుగును వేసి కలపాలి. తర్వాత ఒక చెంచా నానబెట్టిన చియా గింజలను వేసి అన్ని మిక్స్ చేయండి. దీన్ని అల్పాహారంగా తీసుకోవచ్చు. సలాడ్‌లో చియా విత్తనాలను ఉపయోగించండి బరువు తగ్గడానికి, చియా గింజలను సలాడ్‌లో కలిపి తినవచ్చు. ఇది మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని కోసం, మీరు సలాడ్లో 1-2 స్పూన్ల చియా విత్తనాలను తినవచ్చు. కావాలనుకుంటే నిమ్మరసం, నల్ల మిరియాలు కూడా చల్లుకోవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్: బరువు తగ్గడా నికి చియా సీడ్స్ పుడ్డింగ్ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని సిద్ధం చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను రాత్రంతా పాలలో నానబె ట్టండి. ఇందులో పండ్లు, డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి ఉదయాన్నే తీసుకుంటే తినడానికి రుచికరంగా ఉంటుంది బరువు కూడా తగ్గుతుంది. ఓట్స్, చియా విత్తనాలు: మీరు అల్పాహారంగా ఓట్స్ తింటే, మీరు చియావిత్తనాలను కూడా అందులో కలుపు కోవచ్చు. ఓట్స్‌లో చియా గింజలను వేసుకోవటంవల్ల మీ అల్పాహారం మరింత పోషకమైనదిగా మారుతుంది.

## అరటిపండే కాదు.. అరటికాయ తిన్నా అమృతమే..!



ముఖ్యంగా ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉన్నందున, రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగ్గా నియంత్రించాలనుకునే వ్యక్తులకు ఇది మంచి ఎంపిక. అలాగే, పచ్చి అరటిపండ్లు పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సిలకు మంచి మూలం. ఇందులో చక్కెర తక్కువగా ఉంటుంది. స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. దీని మాధుర్యం అద్వితీయమని చెబుతున్నారు. ఇప్పుడు, పసుపు అరటిపండ్ల కంటే ఆకుపచ్చ అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అరటిపండ్లను ఇష్టపడని వారు ఉండరు. పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ ఇష్టపడతారు. ఇందులో పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాధారణంగా, అరటి పసుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులో ఉంటుంది. చాలా మంది పసుపు, ఎరుపు అరటిపండ్లను ఇష్టపడతారు. కొంతమంది మాత్రమే పచ్చి అరటికాయను తింటుంటారు. పసుపు అరటిపండ్ల కంటే పచ్చి అరటికాయలో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా? ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉన్నందున, రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగ్గా నియంత్రించాలనుకునే వ్యక్తులకు ఇది మంచి ఎంపిక. అలాగే, పచ్చి అరటిపండ్లు పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సిలకు మంచి మూలం. ఇందులో చక్కెర తక్కువగా ఉంటుంది. స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. దీని మాధుర్యం అద్వితీయ మని చెబుతున్నారు. ఇప్పుడు, పసుపు అరటిపండ్ల కంటే ఆకుపచ్చ అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మెరుగైన జీర్ణక్రియ: పచ్చి అరటిపండు ప్రేగు కదలికను మెరుగుపరుస్తుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం, ఇతర జీర్ణశయాంతర సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది: ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉన్నందున, రక్తం, ప్రేగులలోని గ్లూకోజ్‌ను విచ్ఛిన్నం చేసే ఎంజైమ్‌లను నిరోధించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుం ది. బరువు తగ్గడానికి: ఇందులో ఫైబర్, రెసిస్టెంట్ స్టార్చ్ పుష్కలంగా ఉంటుంది. ఇవి ఆకలిని అరికట్టడంలో, అతిగా తినడం తగ్గించడంలో సహాయపడతాయి. కాబట్టి బరువు పెరగడాన్ని నియంత్రించాలనుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ప్రస్తుతం ఉన్న మరో పదార్థం పెక్టిన్. ఇది బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఈ పండులో రెసిస్టెంట్ స్టార్చ్ పుష్కలంగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.


# క్రీడలు

## విరాట్ కోహ్లీ ఐసీసీ టైటిల్స్ రికార్డు.. ధోనీకి కూడా సాధ్యం కాలేదు




టీ20 ప్రపంచ కప్ 2024 టైటిల్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. దక్షిణాఫ్రికాతో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో రోహిత్ సేన 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత్ ఐసీసీ టైటిల్‌ను అందుకోవడం ఇదే మొదటిసారి. ఈ ప్రపంచ కప్ ఫైనల్‌లో విరాట్ కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. 2024 పొట్టి కప్‌ను అందుకోవడం ద్వారా కోహ్లీ ఓ అరుదైన రికార్డును నెలకొల్పాడు. నాలుగు ఐసీసీ టైటిల్స్ అందుకున్న రెండో భారత క్రికెటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించాడు. అండర్-19 వరల్డ్ కప్ (2008), వన్డే ప్రపంచ కప్ (2011), ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ (2013), టీ20 ప్రపంచ కప్ (2024) కోహ్లీ ఖాతాలో ఉన్నాయి. టీమ్‌ఇండియాకు సుదీర్ఘకాలంపాటు కెప్టెన్‌గా ఉన్న మహేంద్రసింగ్ ధోనీకి ఈ రికార్డు సాధ్యం కాలేదు. అతడు మూడు ఐసీసీ టైటిల్స్‌తో తన కెరీర్‌ను ముగించాడు. 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీలను ధోనీ అందుకున్నాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ నాలుగు ఐసీసీ టైటిల్స్ సాధించాడు. యువీ.. అండర్-19 వరల్డ్ కప్ (2000), 2002 ఛాంపియన్స్ ట్రోఫీ (భారత్, శ్రీలంక సంయుక్త విజేత), 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే ప్రపంచ కప్‌లను అందుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నాలుగు టైటిల్స్ సాధించిన కోహ్లీ.. టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ టైటిల్) మాత్రం ఇప్పటివరకు సాధించలేదు. భారత్ 2021, 2023 డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడిన జట్టులో కోహ్లీ ఉన్నాడు. కానీ, ఈ రెండుసార్లు టీమ్‌ఇండియాకు నిరాశే ఎదురైంది. కోహ్లీ టెస్టు ఛాంపియన్‌షిప్ గదను కూడా అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. వచ్చే ఏడాది (2025) డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది.

## ఉత్కంఠ రేకెత్తించిన మ్యాచ్‌లో బెస్ట్ ఫీల్డర్ ఎవరంటే..



ఉత్కంఠ రేకెత్తిన టీ20 ప్రపంచ కప్ తుది మ్యాచ్‌లో ఎట్టకేలకు విజయం భారత్ వశమైంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని విభాగాల్లో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లు చిరస్మరణీయ గెలుపును అందించారు. 17 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. కోట్లాది అభిమానుల కలను నిజం చేశారు. మరి ఇలాంటి చరిత్రాత్మక మ్యాచ్‌లో ఉత్తమ ఫీల్డర్ ఎవరై ఉంటారు?... ఇంకెవరు.. చరిత్రలో నిలిచిపోయే క్యాచ్‌తో జట్టు విజయాన్ని ఖాయం చేసిన మన సూర్య కుమార్ యాదవే. కప్ గెలిచిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్ ఉత్సాహంతో నిండిపోయింది. ప్లేయర్లంతా ఒక్కచోట కూర్చొని తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. ఈ తరుణంలో బెస్ట్ ఫీల్డర్ మెడల్ ప్రదానం చేయడానికి బీసీసీఐ సెక్రటరీ జైషాను ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఈ రోజును మనం జయించాం. నేటితో పాటు టోర్నమెంట్ ఆసాంతం మనం చూపిన తెగువ, పట్టుదల అద్భుతం. ద్రవిడ్, రోహిత్ ప్రతిఒక్కరికీ తమ పాత్రేంటో తెలుసని చెబుతూనే ఉన్నారు. కానీ, మనం కలసికట్టుగా వచ్చిన ప్రతి అవకాశాన్నీ వేటాడాం. దేన్నీ వదిలిపెట్టలేదు" అని దిలీప్ అన్నారు. అనంతరం సూర్యకుమార్‌కు జైషా మెడల్‌ను ప్రదానం చేశారు. దీనిపట్ల సంతోషం వ్యక్తం చేసిన సూర్య.. వరల్డ్ కప్ మెడల్‌తో పాటు దాన్నీ కెమెరాకు చూపుతూ ఉత్సాహంగా కనిపించాడు.

## "ఆదర్శప్రాయమైన విజయం".. టీమ్‌ఇండియాకు ప్రధాని మోదీ ఫోన్




టీ20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుపై ప్రశంసల జల్లు కురుస్తోంది. సమష్టిగా రాణించి విశ్వ వేదికపై దేశ కీర్తిపతాకాన్ని ఎగురవేసిన ఆటగాళ్లకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సినీ, రాజకీయ, క్రీడా, వ్యాపార ప్రముఖుల నుంచి సామాన్యుల వరకు టీమ్‌ఇండియా కృషిని కీర్తిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రికెట్ జట్టును అభినందించిన వారిలో ఉన్నారు. స్వయంగా ఫోన్‌లో మాట్లాడి మరీ ఆయన తన ఆనందాన్ని ప్లేయర్లతో పంచుకోవడం విశేషం. "భారత క్రికెట్ జట్టుతో మాట్లాడి, టీ20 ప్రపంచ కప్‌లో వారి ఆదర్శప్రాయమైన విజయాన్ని అభినందించాను. టోర్నీ అంతటా వారు అద్భుతమైన నైపుణ్యం, స్ఫూర్తి ప్రదర్శించారు. ప్రతీ క్రీడాకారుడి నిబద్ధత అందరిలో ప్రేరణ నింపుతుంది" అంటూ జట్టు సభ్యులతో మాట్లాడిన అనంతరం మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రోహిత్ శర్మతో స్వయంగా మాట్లాడిన మోదీ.. ఆయన కెప్టెన్సీని కొనియాడారు. తుది మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలకంగా మారిన కోహ్లీ పాత్రను సైతం ఆయన అభినందించారు. మరోవైపు దాదాపు రెండున్నరేళ్లుగా జట్టు కోచ్ బాధ్యతలు నిర్వహిస్తున్న ద్రవిడ్ కృషిని సైతం మెచ్చుకున్నారు. భారత క్రికెట్‌కు చేసిన సేవలకుగానూ ఆయనకు ధన్యవాదాలూ తెలిపారు. ఫైనల్ ఓవర్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్య, చరిత్రలో నిలిచిపోయే క్యాచ్‌తో విజయాన్ని ఖాయం చేసిన సూర్యకుమార్ యాదవ్‌ను సైతం ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ద్రవిడ్, రోహిత్ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు.







IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR,
ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.